RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER








ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 386 పేజీలు : 5 వెల: రూ : 2 ఆదివారం, 16- జూన్ 2024


## భారీ వర్షాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష..



### అధికారులకు కీలక సూచన

వర్షాకాలంలో చేపట్టాల్సిన చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు వచ్చిన సీఎం.. వర్షాకాలం సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో స్పందించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఓఆర్ఆర్‌ను యూనిట్‌గా తీసుకుని డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను ఇంటిగ్రేట్ చేయాలని అధికారులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న సీసీ కెమెరాలు అన్నింటినీ వీలైనంత తొందరగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు తీసుకుంటున్న చర్యలపై ఈ సందర్భంగా అధికారులను సీఎం, మంత్రులు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే 141 వరద తీవ్రత ఉండే ప్రాంతాలను గుర్తించినట్లుగా అధికారులు తెలిపారు. వరద నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. వరద నీరు ఎక్కువ వచ్చి చేరే ప్రాంతాల నుంచి సునాయాసంగా వెళ్లేలా వాటర్ హార్వెస్ట్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్లపై నీరు నిల్వకుండా చర్యలు చేపడుతున్నట్లు చెపాఎరు. ఫిజికల్ పోలీసింగ్ విధానం ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఎఫ్ఎం రేడియో ద్వారా ట్రాఫిక్ అలర్ట్స్ హైదరాబాద్ ప్రజలకు అందించేలా ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది కొరత లేకుండా హోమ్ గార్డుల రిక్రూట్‌మెంట్ చేపట్టాలని ఆదేశించారు.

## చంద్రబాబుపై భారీ అంచనాలు

వాస్తవ తెలంగాణ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు 4.0లో అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన అంశాల్లో మొదటిది అమరావతి నిర్మాణమైతే రెండోది పోలవరం పూర్తి.. ఆ తర్వాత ఉపాధి కల్పన.. ఎన్నికల ప్రచారంలో సైతం ఈ మూడు అంశాలపైనే చంద్రబాబు ప్రచారం సాగింది. అందుకే ఇప్పుడు ఈ మూడు శాఖలకు మంత్రుల కేటాయింపులోనూ చంద్రబాబు ఆచితూచి అడుగులు వేశారు.



## ఆన్‌లైన్‌లో ఆధార్ అప్‌డేట్.. సెప్టెంబర్ 14 వరకు డెడ్‌లైన్ పొడిగింపు

న్యూఢిల్లీ: ఆన్‌లైన్ ద్వారా ఆధార్ కార్డులో ఏదైనా అప్‌డేట్ చేసుకోవాలంటే, ఆ డెడ్‌లైన్‌ను ఈ ఏడాది సెప్టెంబర్ 14వ తేదీ వరకు పొడిగించారు. నిజానికి జూన్ 14 వరకే ఆధార్ అప్‌డేట్ సౌకర్యం ఉండే. బయోమెట్రిక్, డెమోగ్రాఫిక్ డేటా సరిగ్గా ఉండాలన్న ఉద్దేశంతో ఆధార్‌ను అప్‌డేట్ చేసే తేదీని పొడిగించినట్లు యూఐడీఏఐ తెలిపింది. ప్రస్తుతం కల్పించిన అప్‌డేట్ సౌకర్యం ప్రకారం.. ఆధార్ కార్డు మీద ఉన్న అడ్రెస్, పుట్టిన రోజు, వయసు, లింగం, మొబైల్ నెంబర్, ఈమెయిల్ అడ్రస్, రిలేషన్‌షిప్ స్టేటస్ లాంటి వివరాలను మార్చుకోవచ్చు. అయితే ఆన్‌లైన్‌లో జరిగే ఆధార్ అప్‌డేట్‌లో ఐరిస్ స్కాన్లు, ఫింగర్ ప్రింట్స్, ఫేషియల్ ఫోటోగ్రాఫ్‌లను మార్చడం కుదరదు. పుట్టిన తేదీ మార్చే విషయంలో ఒక కండీషన్ పెట్టారు. ఆధార్ రిజిస్టర్ చేసిన తేదీ నుంచి మూడేళ్ల వరకు మాత్రమే పుట్టిన తేదీని మార్చే అవకాశం కల్పించారు. ఇక జెండర్ విషయంలో ఒకేసారి మాత్రమే ఆధార్‌లో మార్పు చేసుకోవాలి.




## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు.. పలువురు కలెక్టర్లకూ స్థాన చలనం

తెలంగాణ రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేశారు. ఈ బదిలీల్లో భాగంగా పలువురు కలెక్టర్లను కూడా మర్చారు. కొత్త ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలకే తెలంగాణలో జిల్లా కలెక్టర్లను మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. మొత్తం 20 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. బదిలీ అయిన ఐఏఎస్‌ల వివరాలు కింది విధంగా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్‌ను ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా, ట్రాన్స్‌కో జేఎండీ సందీప్ కుమార్ ఝాను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా, అనురాగ్ జయంతిని కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా, నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌ను కామారెడ్డిజిల్లా కలెక్టర్‌గా, జితేష్ వి పాటిల్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా, రాహుల్ శర్మను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా, పీ ప్రావీణ్యను వరంగల్ జిల్లా కలెక్టర్ నుంచి హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా, సత్యప్రసాద్‌ను ఖమ్మం అదనపు కలెక్టర్ నుంచి జగిత్యాల కలెక్టర్‌గా బదిలీ చేశారు. కోయ శ్రీహర్షను పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా, విజయేంద్ర బోయిని మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా, కుమార్ దీపక్‌ను మంచిర్యాల కలెక్టర్‌గా, ప్రతీక్ జైన్‌ను వికారాబాద్ కలెక్టర్‌గా, నారాయణరెడ్డి వికారాబాద్ కలెక్టర్‌గా, ఆదర్శ సురభిని వనపర్తి జిల్లా కలెక్టర్‌గా, తేజస్ నందలాల్‌ను సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా, సత్య శారదాదేవిని వరంగల్ జిల్లా కలెక్టర్‌గా, టీఎస్ దివాకరను ములుగు జిల్లా కలెక్టర్‌గా, అభిలాష అభినవ్‌ను నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

## ఏపీలోని ఆ జిల్లాలో భారీ వర్షాలకు అవకాశం..



### పిడుగుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..!

రాయలసీమ నుండి పశ్చిమమధ్య బంగాళాఖాతం మీదుగా మధ్య బంగాళాఖాతం వరకు సముద్ర మట్టానికి 3.1-5.8 కి.మీ ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమలో రాబోయే 5 రోజులలో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనావేస్తున్నారు. ఆదివారం(16 జూన్) అల్లూరి సీతారామరాజు, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, శ్రీ సత్యసాయి, వైయస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. సోమవారం(17 జూన్) అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన వర్షం పడేపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్లు, పోల్స్, టవర్స్ క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు. శనివారం సాయంత్రం 6 గంటల వరకు గత 24 గంటల వ్యవధిలో విజయనగరం జిల్లా దత్తిరాజేరులో 78.5మిమీ, బాడంగిలో 60.2మిమీ, కాకినాడ జిల్లా శంఖవరంలో 51.7మిమీ, విజయనగరం నెల్లిమర్లలో 37.5, చీపురుపల్లిలో 37మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు.

## ఏపీ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై కీలక ప్రకటన




ఏపీలో కూడా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని.. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడంతో ఆ దిశగా అడుగులు ముందుకు పడుతున్నాయి. త్వరలోనే %=ుజ% బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని త్వరలోనే అమలు చేస్తామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల్లో ఇప్పటికే మహిళలకు ఉచిత ప్రయాణం కంటిన్యూ అవుతున్నందుకున%ౌ% మరింత లోతుగా అధ్యయనం, విశ్లేషణ చేసి ఎలాంటి ఇబ్బందులు, పొరపాట్లకు తావులేకుండా ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశ పెడతామన్నారు. దీనిపై త్వరలోనే ప్రకటన విడుదల చేస్తామని తెలిపారు. అయితే ఇప్పటికే ప్రభుత్వ %=ుజ% బస్సులో రోజూ ఎంతమంది మహిళలు ప్రయాణిస్తున్నారు? వీరికి ఉచిత ప్రయాణ పథకం అమలు చేస్తే గవర్నమెంట్‌పై ఎంత భారం పడుతుంది? అనే విషయాలపై%ౌ% అధికారులు రిపోర్ట్ రెడీ చేసినట్లు సమాచారం. అలాగే, తెలంగాణలో ఈ స్కీమ్ అమలు చేసిన మొదట్లో ఆటో డ్రైవర్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. చాలా ప్రాంతాల్లో నిరసనలు కూడా తెలిపారు. ఈ స్కీమ్ ద్వారా తమ జీవనోపాధి దెబ్బతిందని ఆందోళనలు చేపట్టారు. దీంతో వారికీ ఇబ్బందులు లేకుండా ఉండేలా ఈ స్కీమ్ అమలు చేసేలా చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకుల శంకుస్థాపన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







కాప్రా , జూన్ 15( వాస్తవ తెలంగాణ ) :కాప్రా డివిజన్ పరిధిలోని అరుణ్ నగర్, వినాయక్ నగర్ ఫేస్ -3 లో రూ.40 లక్షల నిధుల వ్యయంతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడుతామని ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున పనుల్లో జాప్యం జరిగిందని నియోజక వర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, డీజీఎం సతీష్ ,ఏ. ఈ.రోహిత్ కాలనీల అధ్యక్షులు , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించాలి: ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి





ఉప్పల్, జూన్ 15 ( తెలుగుతేజం ): ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. పదో తరగతిలో 100శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. శనివారం ఉప్పల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని వడ్డించాలని ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్‌రెడ్డి సూచించారు. పాఠశాలలో శుభ్రమైన మంచినీరు విద్యార్థులకు అందించేలా చూడాలన్నారు. కురుస్తున్న వర్షాలతో పాఠశాల పరిసరాలను సైతం శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వెంకటేశ్వర్లు , టీచర్స్ శ్రీనయ్య




, ఎల్జబెత్ , పి . వెంకట్ రెడ్డి , సుదర్శన్ రెడ్డి , లక్ష్మణ్ రావు , కెవి విజయ లక్ష్మి , ప్రేమ్ కుమార్ , ఎస్-సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి,అల్వాల భాస్కర్,జనగాం విజయ ,అశ్విని ,కొమురమ్మ ,జనగాం రాజశ్రీ ,సునీత తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో మొక్కు తీర్చుకున్న పబ్బతి శేఖర్ రెడ్డి





చిలుకానగర్, జూన్ 15 ( వాస్తవ తెలంగాణ ):ఆంధ్ర ప్రదేశ్ లో



తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తే ఉప్పల్ బీరప్ప గడ్డలోని మండే మార్కెట్ లోని హనుమాన్ దేవాలయంలో 11 కొబ్బరికాయలు కొడతానని మొక్కుకున్న మొక్కును శనివారం ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ టిడిపి నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పబ్బతి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో రాచరిక పాలన ముగిసిందని, ప్రజా పాలన మొదలైందని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం తో ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో సంతోషం వెల్లువిరిసిందన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకానగర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్, తెలుగు యువత ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు బజారు హేమంత్ గౌడ్, మౌలాలి, శివ కే.పి, రామ కృష్ణ, డాక్టర్ రామ్ బాబు, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ సమస్యలను పరిష్కరించాలని జెడ్ సి కి వినతి పత్రం అందజేసిన బండారు శ్రీవాణి వెంకట్రావు






రామంతాపూర్, జూన్ 15( వాస్తవ తెలంగాణ ): రామంతపూర్ డివిజన్ లో నెలకొన్న సమస్యలకు నిధులు కేటాయించి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజను శనివారం రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు మాట్లాడుతూ రానున్న వర్షాకాలం కారణంగా రామంతపూర్ లోని పలు కాలనీలు భరత్ నగర్ రోడ్ నెంబర్ -2 రోడ్ - 3, శ్రీనివాసపురం లో సీసీ రోడ్డు, స్ట్రాం వాటర్ డ్రైన్, ఇంద్రనగర్ మెట్ల గల్లీ రోడ్డు, శాంతినగర్ డ్రైన్, తదితర కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జోనల్ కమిషనర్ కు వివరించినట్లు తెలిపారు. తాను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన నిధులు కేటాయించనున్నట్లు ఆమె పేర్కొన్నట్లు తెలిపారు. జోనల్ కమిషనర్ పంకజ సానుకూలంగా స్పందించి త్వరితగతిన రామంతపూర్ డివిజన్ సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్



మల్లాపూర్, జూన్ 15( తెలుగుతేజం ): మల్లాపూర్ కు 51వ నెంబర్ బస్ మళ్లీ తిరిగి ప్రారంభించాలని కోరుతూ కుషాయిగూడ డిపో మేనేజర్ ను శనివారం మల్లాపూర్ 5 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కప్పర సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ 51 వ నెంబర్ బస్సును ఆపివేయడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని డిపో మేనేజర్ కు వివరించినట్లు చెప్పారు. అలాగే అశోక్ నగర్ లోని బస్ స్టాప్ ను నాయకులతో కలిసి పరిశీలించారు. బస్ స్టాప్ ను పునరుద్ధరించాలని ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.



అనంతరం బ్రహ్మపురి కాలనీలో మున్సిపల్ అధికారులతో కలిసి డ్రైనేజ్, ఓపెన్ నాలాను స్థానిక ఏ ఈ లతో కలిసి పరిశీలించారు.



ఈ సందర్భంగా కప్పర సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం నిరంతరం పాటు పడతానని పేర్కొన్నారు. మల్లాపూర్ డివిజన్ ప్రజలు తన దృష్టికి తీసుకు వస్తున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేసన్తున్నట్లు కప్పర సాయి కిరణ్ గౌడ్ పేర్కొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన కర్ణాటక గాత్రకచేరి, కూచిపూడి నృత్య ప్రదర్శన

ఉప్పల్, జూన్ 15( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం



సాయంత్రం ఎస్ ఎల్ వి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ గురువర్యులు చింత నాగార్జున శిష్య బృందం కర్ణాటక గాత్ర కచేరి, కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. కర్ణాటక గాత్ర కచేరీలో చూడరమ్మ సతులారా, భో శంభో, వేంకటేశుడు, తర తరాల తిరుమల, స్వాగతం కృష్ణ , గోదావరి అంశాలను కళాకారులూ ఆలపించారు. శ్రీమతి చింత నాగజ్యోతి గారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా ఆనంద నర్తన గణపతిమ్ కొలువైతివారంగా సాయి, రరావేణు గోపాల, దేవా దేవా, శృంగారలహరి, జనుత శబ్దం, మహాలక్ష్మి కౌతం అంశాలను




ప్రదర్శించి మెప్పించారు.



# ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా: చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



శంకర్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం కొండా విశ్వేశ్వర్ రెడ్డి శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకు ధన్య వాదాలు తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం మనీ గార్డెన్ లో జరిగిన



విజయోత్సవ సభలో ఎంపీ పాల్గొన్నారు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు బండమీది వెంకటేష్ ఎంపీని శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గపు నాయకులు కంచర్ల ప్రకాష్, మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం, మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహ, మున్సిపల్ అధ్యక్షుడు బీర్ల సురేష్, మునిసిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, భయానంద్, రాజ్ కుమార్, సతీష్ రెడ్డి, అజయ్ గౌడ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, గొరిగే మల్లేష్ కురుమ





ఉప్పల్, జూన్ 15( వాస్తవ తెలంగాణ ): ప్రజా భవన్ లో డిప్యూటీ సిఎం మల్లు బట్టి విక్రమార్క జన్మదినోత్సవం సందర్భంగా శనివారం బట్టి విక్రమార్కను ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కురుమ,హైకోర్టు అడ్వకేట్ గోరిగి మల్లేష్ కురుమ, యాదగిరిగుట్ట ఈవో, ఎన్నారై మంత్రి సుభాష్ కురుమలు కలిసి ఘనంగా సత్కరించిజన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదినం సందర్భంగా మెమెంటోను, యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆయురారోగ్యాలతో విరసిల్లాలని తెలంగాణ ప్రజలకు సుపరిపాలన అందించాలని ఆకాంక్షించారు. ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పాలల్లో అందిస్తున్న భట్టి విక్రమార్క కు ప్రజల ఆశీర్వాదాలు ఉంటాయని పేర్కొన్నారు.

# వైభవంగా శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి అలంకరణ.

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలో మనూరు మండలం పరిధి బోరంచ గ్రామ శివారులో అతి పురాతమైన ప్రసిద్ధి చెందిన శ్రీ నల్లపోచమ్మ దేవాలయం శనివారం అమ్మవారికి ఆలయ అర్చకులు, శ్రీకాంత్ స్వామి అమ్మవారికి ప్రతాకాల విశేష పూజ మహా మంగళహారతి, పంచమృతాలు గంగాజలాలతో అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. మన ఊరు మండలంలోని బోరంచ గ్రామంలో నల్ల పోచమ్మ అమ్మవారు కొలువుదీరినప్పుడు నుంచి వైభవంగా ప్రతి సంవత్సరం జాతర జరుగుతూ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి అప్పుడు మంజీరా నది ఒడ్డున ఉన్నటువంటి అమ్మవారికి జిల్లాలోని అతిపెద్ద అమ్మవారుగా ఆలయ అర్చకులు తీర్చిదిద్దుతారని ప్రముఖుల అండదండాలు ఉంటే శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారు నియోజకవర్గంలో అతిపెద్ద పీఠంగా



నిలుస్తుందని తెలిపారు.

# అంతర్జాతీయ సదస్సుకు తారా డిగ్రీ అధ్యాపకురాలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి. సంగారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వ్యాయామా అధ్యాపురాలు, పొట్లోళ్ల అశ్విని రేపటి నుంచి 19 వరకు చైనాలో జరిగే పదవ ఏసియన్ పసిఫిక్ ఎక్స్టర్ సైజ్ స్పోర్ట్స్ సైన్స్-2024 సదస్సుకు ఎంపికయ్యారు. చైనాలో జరిగే సదస్సుకు 46 దేశాలు ప్రతినిధులు పాల్గొంటున్నగా ఈ సదస్సుకు భారత్ నుంచి ఫిజికల్ విభాగంలో అశ్విని ఒక్కరే ఎంపికయ్యారు. భారత తరఫున సంగారెడ్డి తార డిగ్రీ కళాశాల వ్యాయామ అధ్యాపకురాలు అశ్విని గారు ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని అందుకు భారత్ నుంచి ఈ సదస్సుకు ఫిజికల్ విభాగం నుండి అశ్విని ఒక్కరే ఎంపిక కావడం గమనార్హమని పలువురు అధ్యాపకులు తెలిపారు. డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కూడా మంచి క్రీడలు నేర్పి ఏసియన్కు పంపించే పట్టుదల ఆమెలో ఉందని తెలిపారు.

# సితార బార్ అండ్ రెస్టరెంట్ లో ఫుడ్ లో పురుగులు

**సితార బార్ మూసివేయాలి**
**యాజమాన్యం పై చర్యలు చేపట్టాలి**
**బార్ లో అంత నాసిరకం ఫుడ్**
**మందు ప్రియుల ఆగ్రహం**

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో మందు ప్రియులకు సదాశివపేట బార్ అండ్ రెస్టారెంట్స్ గుదిబండ లా తయారు అవుతున్నాయి. బార్ అండ్ రెస్టారెంట్స్ కాస్త సేద తిరుదామని వెళ్లిన మందు ప్రియులకు చుక్కలు చూపిస్తున్నారు బార్ యజమానులు.సదాశిపేట లో సితార బార్ అండ్ రెస్టారెంట్స్ గురువారం రాత్రి మందు ప్రియులు మందు సేవిస్తూ స్టాఫ్ ఆర్డర్ చేశారు. స్టాఫ్ లో పూర్తిగా నాసిరకం ఉండటమే కాక అందులో పురుగులు బొద్దింకలు దర్శనం మిచ్చాయి. మందు ప్రియులు బార్ యాజమాన్యం తో గొడువకు దిగారు. బార్ లో మందు అధిక ధరలు



అమ్ము తిన్నారని ఆరోపించారు.జిల్లా ఏక్సైయిజ్ అధికారులు చర్యలు చేపట్టాలని మందు బాబులు కోరుతున్నారు. జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ బార్ అండ్ రెస్టారెంట్ తనిఖీలు చేపట్టాలని కోరుతున్నారు

# సంగారెడ్డి జిల్లా విద్యారంగానికి అంజయ్య సేవలు మర్చిపోలేము: ఎమ్మెల్సీ.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లాలో అంజయ్య ఎంఈఓ గా పనిచేసే విద్యా రంగానికి చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేని ఎమ్మెల్సీ లగోతం రెడ్డి ఎంఈఓ అంజయ్య ఉద్యోగ విరమణ సభ శనివారం సంగారెడ్డి లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో శనివారం నిర్వహించారు, ఆయన మాట్లాడుతూ ఎందరో బడి బడి పిల్లలను పాఠశాలల్లో నేర్పించిన ఘనత అంజయ్యకు దక్కుతుందని తెలిపారు. అంజయ్యకు మూడు మండలాలు ఇచ్చిన గాని ఆయన నిర్బాటంగా మంచి పేరు తెచ్చుకున్నారని ఎమ్మెల్సీ రగోతం రెడ్డి అన్నారు ఇలాంటివారు జిల్లాలో నలుగురు ఐదుగురు ఉన్న విద్యా వ్యవస్థ ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. విరామామం అయిన తర్వాత కూడా ఆయన పాఠశాలలకు సేవ చేస్తానని తెలపడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఓ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎంఎల్సి మల్లన్నాకూ శుభాకాంక్షలు తెలిపినా నాగారం కాంగ్రెస్ అద్యాక్షులు ముప్పశ్రీనివాస్ రెడ్డి,నాయకులు.



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,మరియు నాయకులు నూతనంగా ఎన్నికైన ఏంల్సీ తీన్మార్ మల్లన్న ని బోడుప్పల్ లో క్యు న్యూస్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సంధర్భంగా షలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ఎంఎల్సి గా నాయొక్క పూర్తీ సహకారం నాగారం కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజలకూ ఉంటుంది అని, ఎంఎల్సీ మల్లన్న అన్నారు.

# డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చింతల నిర్మల రెడ్డి బృందం.



కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) :తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం పట్టి విక్రమార్క జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ క్రాంతి కుమార్, కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల నిర్మల రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మహిళా నాయకురాలు మిత్ర, విజ్ఞాన్ స్కూల్ ఉపాధ్యాయురాలు శ్రీవాణి, సామాజికవేత్త పవన్ కుమార్. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, పలు కీలకమైన విషయాలు వారితో చర్చించరు మరియు తెలంగాణ రాష్ట్ర గ్రూప్-2 %డ%3 విద్యార్థుల పోస్టుల పెంపకం పై అర్జీ లెటర్ పెట్టడం జరిగింది. ఇట్టి జన్మదిన వేడుకల్లో పాల్గొని వారితో సంతోషాన్ని పంచుకున్న చింతలనిర్మలారెడ్డి బృందం.

# గణేష్ గడ్డకు చేరుకున్న శ్రీరామ శీలయాత్ర.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :శ్రీశ్రీ జ్యోతిర్వాసు విద్యాపీఠం ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీరామ శ్రీలయాత్ర శనివారం ఉదయం పటాన్చెరువు మండలం గణేష్ గడ్డ పరిధిలోని గణేష్ దేవాలయానికి చేరుకున్నది. దేవాలయ కమిటీ సభ్యులు రాము, షీలా యాత్రకు ఘన స్వాగతం పలికారు. 16వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా మీదుగా సంగారెడ్డి పురవీధుల మీదుగా పసల్వాది ఆశ్రమం వరకు రామశీల యాత్ర నిర్వహిస్తున్నట్లు శ్రీ శ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి గారు తెలిపారు ఈ యొక్క యాత్రలో మహిళలు పురుషులు అందరూ



అధిక సంఖ్యలో పాల్గొని వైభవంగా యాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# తగ్గిన ఆర్టీసీ బస్సులు: పెరిగిన ప్రయాణికుల అవస్థలు.



సంగారెడ్డి జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా పరిధిలో వివిధ గ్రామాలకు వెళ్లేటటువంటి బస్సులను తగ్గించారు. అలాంటప్పుడు గ్రామాల నుండి విద్యార్థులు గాని రైతులు ప్రజలు గాని ప్రయాణికులు ఎలా వస్తారని ఆర్టీసీ వారికి ఏమాత్రం తోచలేదని ప్రయాణికులు తెలుపుతున్నారు. సంగారెడ్డి డిపో నుంచి ఎమ్మెన్నార్ నర్సాపూర్ రోడ్ లో మూడు నుంచి నాలుగు బస్సులు ఉదయం పూట ఉండేవి వాటిలి ఒక బస్సును మాత్రమే నడుపుతున్నారు. విద్యార్థులు వెళ్లాలంటే ఆర్టీసీ బస్సులో భయపడుతున్నారు. అలాంటప్పుడు బస్సులను పెంచేయువచనంలో డిపో మేనేజర్ శ్రద్ధ చూపాలని విద్యార్థులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఒక్క వెయ్యి 497 గ్రామాలకు ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రద్దుచేసిన బస్సుల్ని పునరుద్ధరించాలని కోరుచున్నారు. 2014-15 నాటికి ఆర్టీసీలో 10479 బస్సులు ఉండగా, 2024 నాటికి 8574 బస్సులు మాత్రమే ఉన్నాయి, బస్సులు తక్కువగా ఉండడం అన్వయంగా ప్రయాణికులు పెరగడంతో సమస్యలు ఏర్పడుతున్నాయని దీంతో పెద్ద సంఖ్యలో కొత్త బస్సుల్ని తీసుకొస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని పలువురు మేధావులు సూచిస్తున్నారు.

# విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి కలెక్టర్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు కోసం తల్లిదండ్రులు తమ పిల్లలకు, విద్యార్థులకు ఈనెల 20న నూలు పురుగుల నివారణ మాత్ర ఆల్బెండజోల్ వేయించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో వైద్యశాఖ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. నులిపురుగుల కారణంగా ఎదురయ్యే ఆరోగ్యపరమైన సమస్యలపై విద్యార్థులకు ఆహ్వాన కల్పించాలని సూచించారు సమావేశంలో అధికారులు పాల్గొన్నారు. నూలు పురుగులు వేసి మందులు వేసినట్లయితే విద్యార్థులకు వాంతులు విరేచనాలు కాకుండా చిన్నపాటి జ్వరాలు కూడా రాకుండా ఉంటాయని ఆమె తెలిపారు.



# సంగారెడ్డి జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ను సస్పెండ్ చేయాలని వినతి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :జిల్లాలోని పలు ఓటర్లలో రెస్టారెంట్లలో నాణ్యతలేని ఆహారం విక్రయిస్తున్న పట్టించుకోని ఫుడ్ ఇన్స్పెక్టర్ ను సస్పెండ్ చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం వినతి పత్రం సమర్పించారు. సంగారెడ్డి పరిధిలోని ఉన్నటువంటి ఓటర్లు రెస్టారెంట్లలో నాణ్యమైన భోజనం గానీ నాయనమైన టిఫిన్స్ గానీ అందడం లేదని అనిల్ కోరారు. గతంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ మూసివేసిన ఓటర్లను కూడా మళ్లీ తెరిచి నడిపిస్తున్నారని వారు తెలిపారు ఇలాంటి ఓటర్లలో ముందు జాగ్రత్త చర్యగా ఇప్పుడు ఇన్స్పెక్టర్ దినచర్యగా వారిని తనిఖీ చేయాలని వారు కోరారు. కంది మండలం శివారులోని హైవే దాబాలలో రెండు మూడు రోజుల నుంచి ఉన్నటువంటి మాంసాహారం చికెన్ గాని మాంసం గాని కుళ్లిపోయినటువంటి ఆహార పదార్థాలు హైవే నుంచి వచ్చే ప్రయాణికులకు కల్తీ చేసి పెడుతున్నట్లు వారు తెలిపారు. జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ ఆహారం నాణ్యతను పరిశీలించిన ఫుడ్ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

# కస్తూరిబా పాఠశాల తనిఖీ చేసిన కాంప్లెక్స్ హెచ్ఎం



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని జిన్నారం కాంప్లెక్స్ హెచ్ఎం శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ ఓ కవిత సిఆర్పి జంగయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్





పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి . మార్కెట్ యార్డులో 20 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో పాటు మార్కెట్ ఆదాయం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెటింగ్ శాఖ ఏడి మాధవరెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి లో రైలు కింద పడి గుర్తు తెలియని మహిళ మృతి



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :రైలు కిందపడి గుర్తుతెలియని మహిళ మృతి చెందిన ఘటన శంకర్‌పల్లి లో జరిగింది. వికారాబాద్ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నాం గం. 3.45 లకు పల్నాడు ఎక్స్ ప్రెస్ రైలు కిందపడి గుర్తు తెలియని మహిళ మృతి చెందిందన్నారు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన మహిళను ఎవరైనా గుర్తించినట్లయితే వికారాబాద్ రైల్వే పోలీసులను సంప్రదించాలన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



బ్రాహ్మణ దంపతులకు పట్టు వస్త్రాలు అందిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కొండా కాశీ తదితరులు

గూడూరు, వాస్తవ తెలంగాణ : తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా భవన్ లో ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గూడూరు పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండా కాశీ ఆధ్వర్యంలో 108 మంది బ్రాహ్మణ దంపతులతో ఆశీర్వచనం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మల్లు భట్టి విక్రమార్క దంపతుల చేతుల మీదుగా 108 మంది బ్రాహ్మణ దంపతులకు పట్టు వస్త్రాలను అందించారు. అలాగే భారీ అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా కాశీ మాట్లాడుతూ భవిష్యత్తులో ఆయన మరెన్నో జన్మదిన వేడుకలను ఆనందంగా కుటుంబ సభ్యుల నడుమ నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంపత్, కార్తిక్, రెడ్డి, రోహన్, రాజేంద్ర, రవి, రోహన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# శిబిరం ప్రారంభించిన గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు

ఖమ్మం వాస్తవ తెలంగాణ: రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క గారి పుట్టిన రోజు సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు ప్రారంభించారు.



# ఘనంగా ఉపముఖ్యమంత్రిభట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



వాస్తవ తెలంగాణ కూసుమంచి : నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆర్థిక మరియు విద్యుత్ శాఖల మంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్కగారి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన వేణు గారి ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పాలేరు డివిజన్ మాజీ అధ్యక్షులు సూరేపల్లి రవి బల్లి వీరయ్య గాలం వీరబాబు బోయిన చంద్రావు బోయిన అలెగ్జాండర్ ఎన్నబోయిన తిరుపతి వెంకయ్య లింగం వేణు సుంకర గోపి బోయిన గోపయ్య ఎస్.కె జాన్వియా సూరపల్లి ప్రసాద్ ఎన్నబోయిన కోటేశ్వరావు కోసూరు బసవయ్య గొగుల శేషయ్య జిల్లా మహిళా నాయకురాలు బోయిన. నాగరాణి కవిత నాగమణి మట్టమ్మ కనకమ్మ

# ఉపాధి ఉద్యోగాల కొరకు యువత పోరాడాలి




కూసుమంచ వాస్తవ తెలంగాణ న్యూస్ :ఉద్యోగ ఉపాధి కోసం యువత పోరాడాలి. పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ ఉద్యోగాల భర్తీకి క్యాలెండర్ విడుదల చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ డిమాండ్ చేశారు స్థానిక వైరా పట్టణం లోని విక్రమ్ భవనంలో జరిగిన సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగిస్తూ పదేళ్ల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ తెలంగాణ ప్రజలకు యువకులకు విద్యార్థులకు మౌలిక సమస్యలు పరిష్కారం చూపడంలో విఫలం చెందిందని అందువలనే గడిచిన ఎన్నికలలో కెసిఆర్ కు తెలంగాణ ప్రజల యువకులు బుద్ధి చెప్పారని వారు అన్నారు కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ రేవంత్ రెడ్డి లు మాటలతో కాలం గడపకుండా ఇచ్చిన హామీలను అమలకు పూనుకోవాలని అన్నారు గత పది సంవత్సరాల నుండి నిరుద్యోగులు ఉద్యోగాలు రాక నిరుద్యోగ భృతి లేక దిక్కుతోచని పరిస్థితిలలో కాయ కష్టం చేస్తూ జీవిస్తున్నారని,పని చేద్దామన్న పని దొరకక నానా అవస్థలు పడుతున్నారని, ఎంతోమంది యువతి యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిపోయి యువత బతకలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి, నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని, వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరుద్యోగ భృతి 6000 ఇస్తూ ఉద్యోగ క్యాలెండర్ ను విడుదల చేయాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు భరత్, గండికోట లక్ష్మణ్ ఉపాధ్యక్షులు మంద సురేష్ నాయకులు చందు పాల్గొన్నారు

# పిడుగుపాటుకు మృతి

వాస్తవ తెలంగాణ కూసుమంచి : పిడుగుపాటుకు బర్రె కడుపులో దూడ బయటపడి రెండు మృతి తురకగూడెంలో ఘటన కూసుమంచి



మండలంలోని తురకగూడెం గ్రామంలో శుక్రవారం నాడు(14-06-2024) సాయంత్రం మేతకు వెళ్లిన చూడు బర్రె ఒక్కసారిగా ఉరములు మెరుపులు వచ్చి గేదపై పిడుగు పడటంతో జమాయిల్ తోట సమీపంలో గేదె దాని కడుపులో ఉన్న దూడ పిడుగుపాటుకు ఒకేసారి రెండో మృత్యువాత పడ్డాయి .తురకగూడెం గ్రామానికి చెందిన గణపారపు శ్రీను ఇటీవల కాలంలో 70 వేల రూపాయలతో కొనుగోలు చేసిన మేలు జాతి పాడి గేదే మరి కొద్ది రోజుల్లో ఈని పాలిస్తాది అనుకున్న రైతుకు పిడుగుపాటుతో చేదు అనుభవం ఎదురైంది. ప్రకృతి వైపరీత్యాలతో పశువులు మృత్యువాత పడటం రైతుకు శాపంగా మరి ఆర్థికంగా నష్టం జరిగినందున ప్రభుత్వ వారు తనను ఆదుకోవాలని రైతు గణపారపు శ్రీను వేడుకుంటున్నాడు.

# వ్యాపారస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ నాగరాజు

శంకర్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: వ్యాపారస్తులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని శంకర్‌పల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ నాగరాజు అన్నారు శుక్రవారం మున్సిపల్ పరిధిలోని వ్యాపారస్తులకు సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఐ నాగరాజు మాట్లాడుతూ దుకాణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను అరికట్టవచ్చున్నారు. ఏదైనా సంఘటనలు జరిగితే నేరస్తులను తేలికగా గుర్తుపట్టవచ్చున్నారు. ప్రతి షాపు యాజమాని భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# జన్మదిన వేడుకలో పాల్గొన్న గిడ్డంగుల శాఖ చైర్మన్

ఖమ్మం వాస్తవ తెలంగాణ: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారి పుట్టిన రోజు వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ముదిగొండ మండల కేంద్రంలో మండలం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క గారి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు పాల్గొని, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు



# పదవి విరమణ పాల్గొన్న కార్యక్రమములు పాల్గొన్న గిడ్డంగుల శాఖ చైర్మన్



వాస్తవ తెలంగాణ కూసుమంచి: పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామంలో గంటల సాంబశివరావు-అరుణ గార్ల పదవి విరమణ,సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు పాల్గొని,వారికి శుభాకాంక్షలు తెలియజేసి,ఘనంగా సన్మానించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమితులై మొదటి సారిగా న్యూ లక్ష్మీపురం గ్రామానికి విచ్చేసిన సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో రాయల నాగేశ్వరరావు గారిని ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి పుట్టిన రోజు సందర్భంగా న్యూ లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా వేడుకలు

# మృత్యురాలు కుటుంబాన్ని పరామర్శించిన అఖిల భారత యాదవ సంఘం నాయకులు



ఖమ్మం వాస్తవ తెలంగాణ: మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు, ఖమ్మం రూరల్ మండలం కాచిరాజు గూడెం మాజీ ఎంపీటీసీ మలీదు నాగేశ్వరరావు సతీమణి పద్మగారు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి చిత్రపటానికి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులుచిలకల వెంకట నరసయ్య, పూలమాల వేసిన నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి మేము అండగా ఉన్నామంటూ భరోసానిచ్చి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ మారుతి ఎట్టయ్య, సతీష్, తోట అప్పారావు , రమేష్ , ధనియాకుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# మత్స్యకారుల శిక్షణా కార్యక్రమం మూడవరోజు విజయవంతం

కూసుమంచి వాస్తవ తెలంగాణ:మత్స్య పరిశోధన స్థానం, పాలేరు,




పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ మరియు పరిశోధన మండలి షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న “రీ సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్-అధునాతన సాంకేతిక పరిజ్ఞానం “ అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం 3వరోజు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం మరియు సూర్యాపేట జిల్లాల నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనారు. డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ గారు మాట్లాడుతూ... “రీసెర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్ ను” పూర్తిగా సద్వినియోగపరుచుకొని మత్స్య రైతులు తెలంగాణ రాష్ట్రంలో చేపల దిగుబడిని మరింత పెంచగలరని తెలిపారు. ఈరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ బి. రాజా ప్రవీణ్ బ్రాంచ్ మేనేజర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజేశ్వరపురం ఖమ్మం డిస్ట్రిక్ట్ గారు మాట్లాడుతూ. తెలంగాణ మత్స్య రైతులు ఆక్వాకల్చర్ రంగంలో ముందుకు రాణించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సబ్సిడీ పథకాలతో పాటు బ్యాంకులలో రైతులకు ఉండే వివిధ పథకాలు మరియు లోన్లను కూడా ఉపయోగించుకొని ఆక్వా రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని కోరారు. శ్రీ బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త, మత్స్య పరిశోధన స్థానం పాలేరు గారు మాట్లాడుతూ... ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాల ప్రాముఖ్యత మరియు ఉపయోగాల గురించి షెడ్యూల్డ్ కులాల మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు. కుమారి శ్రీ టి. భార్గవి సీనియర్ రీసెర్చ్ ఫెలో మత్స్య పరిశోధన స్థానం పాలేరు మాట్లాడుతూ.”రీసెర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్ లలో” నీటి నాణ్యత ప్రమాణాలు, వాటి యొక్క ప్రాముఖ్యత మరియు వాటి యొక్క సగటు విలువల గురించి మత్స్య రైతులకు సంక్షిప్తంగా తెలియజేశారు. శ్రీ ఎస్. నాగరాజు సీనియర్ రీసెర్చ్ ఫెలో మత్స్య పరిశోధన స్థానం పాలేరు గారు మాట్లాడుతూ. రీసెర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్స్ లలో సర్వసాధారణంగా వచ్చే చేపల వ్యాధులను గూర్చి మరియు వాటి యొక్క నివారణ మార్గాలను గురించి మత్స్య రైతులకు వివరించారు. చివరిగా ప్రశంస పత్రాలను మత్స్య రైతులకు అందించారు.

# పేదలను ఆదుకుంటాం: మధుయాష్కి గౌడ్

**బాధితురాలి కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ పత్రం అందజేత**

ఎల్బీనగర్, జూన్ 6 వాస్తవ తెలంగాణ న్యూస్:నరాల బలహీనతతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్న మహిళకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 2.50 లక్షల ఎల్ఓసీని టీ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ మంజూరు చేయించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్ శ్రీకృష్ణనగర్ కాలనీలో నివాసముంటున్న అయితగోని మంగమ్మ కొన్నాళ్లుగా నరాల బలహీనత వ్యాధితో బాధపడుతోంది. ఆమె అనారోగ్యం మరింత క్షీణించడంతో ఇటీవల కుటుంబ సభ్యులు నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆమెకు చికిత్స అందించేందుకు అధిక మొత్తంలో ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. మంగమ్మ ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో వారు వనస్థపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్ తో కలిసి మధుయాష్కి గౌడ్ ను కలిసి పరిస్థితిని వివరించారు. అందుకు మధుయాష్కి గౌడ్ స్పందించి జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ద్వారా రూ. 2.50లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఈ మేరకు ఎల్ఓసి



పత్రాన్ని మంగమ్మ కుమారుడు గణేష్ కు మధుయాష్కి గౌడ్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, బుడ్డ సత్యనారాయణ, లింగాల కిషోర్ గౌడ్, బద్దుల వేణుగోపాల్ యాదవ్, చెన్నగోని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాలా పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి: మల్కాజ్గిరి డివిజన్లోని బాల సరస్వతి నగర్ సర్దార్ పటేల్ నగర్ లో గల నాలా పనులను వేగవంతం చేయాలని జీ హెచ్ ఎం సి ఇంజనీరింగ్ అధికారులు మాజీ కార్పొరేటర్ బి ఆర్ ఎస్ నాయకులు స్థానిక కాలనీవాసులతో కలిసి పర్యటించి పరిశీలించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి వర్షాకాలంలో లోతట్టు ప్రదేశం లో వరద ముంపుకు గురికాకుండా నాలా పనుల ను పూర్తి చేయాలని , సర్దార్ పటేల్ నగర్ లో దాదాపు 72 మంది భూనిర్వాసితులు న్యాయం చేయాలని, సర్దార్ పటేల్ నగర్ డెడ్ ఎండ్ పాయింట్లు ఆకతాయిలు గంజాయి తాగుతూ స్థానికలను ఇబ్బంది పెడుతున్న విషయం స్థానికుల ద్వారా తెలుసుకొని వెంటనే పోలీస్ అధికారులకు పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు, డెడ్ ఎండ్ చివర్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, సర్దార్ పటేల్ నగర్ నుండి బాల సరస్వతి నగర్ నాలాకు నూతన ప్రతిపాదనలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ యొక్క కార్యక్రమంలో మల్కాజ్గిరి మున్సిపల్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్, డిఈ మహేష్, ఏఈ దీపక్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న మేకల రాము యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఉపేందర్ , సతీష్, రఫీకుద్దీన్, తులసీ సురేష్, సూర్య ప్రకాశ్,బాల కృష్ణ, రాములు, వేణు, వాసు,స్థానిక కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో తై బజార్ వేలం పాట వాయిదా



ఆర్మూర్ జూన్ 15 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో ఛైర్ పర్సన్ లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, కమిషనర్ రాజు అధ్యక్షతన తై బజార్ వేలం పాట నిర్వహించారు. కనీస మొత్తం వేలం పాట రూ. 22.86 లక్షలుగా నిర్ణయించగా ఎవరు ముందుకు రాకపోవడంతో వాయిదా వేసామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మున్ను, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కొనసాగుతున్న ఆవర్తన ద్రోణి..

**పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు**



హైదరాబాద్ ,వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణ నుంచి మధ్య బంగాళాఖాతంలోని పాంతాల వరకు కొనసాగిన ద్రోణి శుక్రవారం రాయలసీమ నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్ర మట్టం నుంచి 3.1 కి.మీ నుంచి 5.8 కి.మీ మధ్యలో కొనసాగుతుంది. గాలులు పశ్చిమ దిశ నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకు వీసత్తున్నాయి. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. శని, ఆదివారాల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. శుక్రవారం మెదక్ జిల్లాలో వడగాళ్ల వాన కురిసినట్లు అధికారులు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో కొన్ని చోట్ల భారీ వర్షం కురిసినట్లు తెలిపారు. శనివారం రాష్ట్రంలోని నిజామాబాద్, నల్లగొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్కర్నూల్, వనపర్తి, నారాయణపేట,జోగులాంబ గద్వాల జిల్లాలలో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. అదే విధంగా ఆదివారం నిజామబాద్, రాజన్న సిరిసిల్ల,కరీంనగర్,పెద్దపల్లి, ములుగు, భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. దీంతో ఆయా జిల్లాలకు రెండు రోజులు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# ఉద్యానవన శాఖ “భరోస

**హార్టికల్చర్ ఆఫీసర్ మౌనిక రెడ్డి**

వాస్తవ తెలంగాణ/ కొల్చారం : వడగాలుపులవల్ల జరిగిన విపత్తుకు మామిడీ తోటలో చెట్లు విరిగి పడిపోయాయి ఈ ఘటన కొల్చారం మండల పరిధిలోని పైతర గ్రామ శివారులో మూడు ఎకరాలలో గత 14 సంవత్సరాల నుండి మామిడీ తోటా ఉంది , మొన్న వచ్చిన గాలీ బీభత్సం ,ఉరుములు పిడుగుల వల్ల దాసరి దుర్గయ్య కౌలుకి పట్టుకున్న మామిడి తోట మరియు అతని రేకుల షెడ్ ద్వంసం అయింది ,ఈ నేపథ్యంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మెదక్ మౌనిక రెడ్డి జిల్లా అధికారి ఆదేశాల మేరకు దాసరి దుర్గయ్య మరియు ఖాజా మియా ఇద్దరి రైతుల చెట్లను పరిశీలించి ఇరువురికి రావాల్సిన నష్ట పరిహారం ప్రభుత్వం నుండి రావడానికి కృషి చేస్తానని హార్టికల్చర్ ఆఫీసర్ మౌనిక రెడ్డి బాధితులకు భరోసా ఇచ్చింది . ఈ కార్యక్రమంలో బాధితులు పాల్గోన్నారు .



# ‘హలో ఫ్రమ్ ద మెలోడీ టీమ్’..



**మళ్లీ నెట్టింట Melodi ట్రెండ్.. మోదీ, మెలోనీ మరో సెల్ఫీ వైరల్**

ఇటలీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ జీ7 దేశాల సదస్సులో పాల్గొన్న విషయం తెలిసింది.. ఇటలీలోని బోర్గో ఎగ్నాజియా ప్రాంతంలో జరిగిన జీ7 దేశాల సదస్సులో పాల్గొన్న మోదీ.. పలు దేశాల అధ్యక్షులతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.. ముందుగా ప్రధాని మోదీ %-% ఇటలీ ప్రధాని జార్జియా మెలోనితో భేటీ అయ్యారు. గతేడాది మెలోని భారత పర్యటన సందర్భంగా చర్చించిన అంశాల కొనసాగింపుగా ఇద్దరి మధ్య చర్చలు జరిగాయి. వాణిజ్యం, ఇంధనం, రక్షణ, టెలికాం, మరిన్ని రంగాలలో భారతదేశం-ఇటలీ సంబంధాలను మరింత పటిష్టం చేసే మార్గాల గురించి చర్చించినట్లు మోదీ తెలిపారు. అయితే.. గతంలో మాదిరి ఈసారి కూడా ప్రధాని మోదీ %-% ఇటలీ ప్రధాని జార్జియా మెలోని సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోని.. ప్రధాని మోదీతో సెల్ఫీ దిగి. ట్రెండ్ ను కొనసాగించారు. గత ఏడాది డిసెంబర్లో ఇంటర్నెట్లో వైరల్ అయిన ట్రెండ్ను అనుసరించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ఇటాలియన్ కౌంటర్ జార్జియా మెలోని %+%7 సమ్మిట్లో కొత్త సెల్ఫీకి పోజులిచ్చారు. సమావేశాలు పూర్తయిన అనంతరం మోదీతో మెలోనీ సెల్ఫీ తీసుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటో, వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది.

# ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్లకు ఘనంగా సన్మానం



ఆర్మూర్ జూన్ 15 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్లను మున్సిపల్ కమిషనర్ మరియు చైర్మన్ లు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య, మున్సిపల్ కమిషనర్ రాజు మాట్లాడుతూ.. గతంలో ఎన్నడు లేని విధంగా నిర్దేశించిన టార్గెట్ ప్రకారంగా పన్నులు వసూలు చేయడంలో బిల్ కలెక్టర్లు ఎంతో కృషి చేశారని చెప్పారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని వారు సూచించారు.

# రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్..

## జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ లేఖ

హైదరాబాద్: విద్యుత్ కొనుగోలు, పవర్ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో అన్ని రకాల చట్టాలు, నిబంధనలు పాటిస్తూ



ముందుకెళ్లామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ (%ఖజ=%) అన్నారు. కేంద్ర, రాష్ట్ర అనుమతులు సాధిస్తూ ముందుకెళ్లామని చెప్పారు. ఈఆర్సీ సంస్థలు వెలువరించిన తీర్పులపై కమిషన్లు వేయకూడదన్న విషయం కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. కమిషన్ చట్టవిరుద్ధమని ప్రభుత్వానికి సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విరుద్ధమని చెప్పారు. రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. విద్యుత్ కొనుగోలు విషయంలో జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ వివరణ ఇచ్చారు. ఈమేరకు కమిషన్‌కు 12 పేజీల లేఖ రాశారు.‘రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యుత్ రంగం సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. కరెంటు సరిగా లేక లక్షలాదిగా వ్యవసాయ పంపుసెట్లు కాలిపోయిన పరిస్థితి. పారిశ్రామిక రంగంలో ప్రతి వారంలో కొన్ని రోజులు పవర్ హాలిడే ప్రకటించారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంటు ఏమాత్రం సరిపోదు. తెలంగాణ విద్యుత్ పంపిణీ వ్యవస్థ పటిష్ఠానికి నిర్మాణాత్మక చర్యలు తీసుకున్నాం. అన్ని రకాల అనుమతులు పొంది మందుకు పురోగమించడం జరిగింది. రాజకీయ కక్షతో తనను, అప్పటి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాల్జేయడానికే కమిషన్ వేశారు. మా ప్రభుత్వం గణనీయ మార్పుతో కరెంటు ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. మా మార్పును తక్కువ చూపించేందుకే ప్రభుత్వ ప్రయత్నాలు.పత్రికా విలేకఖరుల సమావేశంలో కమిషన్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడింది. విచారణ అనేది ఒక పవిత్రమైన బాధ్యత. ఇరుపక్షాల మధ్య మధ్యవర్తిగా నిలిచి నిజాలు నిగ్గుతేల్చాలి. అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు వెల్లడించాలి. గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలని మాట్లాడుతున్నట్లుంది. ఇప్పటికే నష్టం జరిగినట్లు.. ఆర్థిక నష్టాన్ని లెక్కిస్తున్నట్లు మీ మాటలు ఉన్నాయి. మీ విచారణలో నిష్పాక్షికత ఎంతమాత్రం కనిపించట్లేదు. నేను మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదు. మేం చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకుని వైదొలిగితే మంచిది. మీరు కమిషన్ బాధ్యల నుంచి వైదొలగాలని వినయపూర్వకంగా కోరుతున్నా’ అంటూ కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు.

# ఘనంగా జర్నలిస్టుల జన్మదిన వేడుకలు.



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిది: జహీరాబాద్ నియోజకవర్గంలో ఆయా దిన పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టులు అశోక్, హరి కృష్ణ ,రాజేందర్ ల పుట్టిన రోజు వేడుకలు జహీరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ జర్నలిస్టుల సంఘాల ప్రతినిధులు ఆధ్వర్యంలో అతిథి హొటల్ లో వేడుకలు నిర్వహించారు. ముందుగా కేకు కట్ చేసి వారికి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యమంలో జర్నలిస్టులు మహబూబ్ అలి, సంతోష్ కుమార్, రాయికోటి నర్సింలు,నవీన్, అబ్దుల్ సిద్దిక్, శ్రీనివాస్, నర్సింలు, రోషన్, వెంకట్, మస్తాన్, మహేష్, సన్ని, సంజీవ్, రుద్రయ్యా స్వామి, మాణిక్ పాటిల్, చందు, శ్రీనివాస్, రత్నం, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028